క్లుప్తంగా

వైభవంగా లక్ష్మీనృసింహ స్వామి పల్లకీసేవ



పల్లకీని ఊరేగిస్తున్న భక్తులు, ఆలయ సిబ్బంది

ఉరవకొండ రూరల్: మండలంలోని పెన్న హోబిలం లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో పల్లకీ సేవ శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి మూలవిరాట్‌కు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను మేళతాలాలు, డప్పు వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ఊరేగించారు.

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు



లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు

కణేకల్లు: కణేకల్లు మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం శనివారం ఏర్పాటైంది. జిల్లా కమిటీ నేతృత్వంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా యూ.చాంద్‌బాషా (కణేకల్లు), ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ గుప్తా, నరేంద్ర (ఎన్.హనుమాపురం), ప్రధాన కార్యదర్శిగా కె.ఆదినారాయణ, సహాయ కార్యదర్శిగా అశోక్‌కుమార్, కోశాధికారిగా గోపాల్, సహాయ కోశాధికారిగా జీ.షేక్‌హుస్సేన్, లయన్స్ క్లబ్ మెంబర్ షిప్ చైర్మన్‌గా యూ.ఆనంద్‌రాజ్, లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ మహేష్‌బాబు, డైరెక్టర్లుగా బాబు, బీటీ రమేష్, శరబన్నగౌడ్, సర్మస్‌ఖాన్, సురేష్, రంగయ్య, రామాంజి, ఎ.మాబుసాబ్ ఎన్నికయ్యారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థికి నగదు అందిస్తున్న గవిమఠం ఉత్తరాధికారి, క్లబ్ సభ్యులు

ఉరవకొండ: విద్యతోనే ప్రతి ఒక్కరి జీవితాల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉరవకొండ గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి తెలిపారు. శనివారం స్థానిక ఎస్‌కేఆర్‌సీ క్లబ్ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈసందర్భంగా క్లబ్ ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి నాయుడు, కార్యదర్శి రవీంద్రనాథ్, సభ్యులు వడ్డే రమేష్‌బాబు మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో టాప్‌-3లో నిలిచిన ఆరుగురికి మెమొంటోలు, రూ.10 వేల నగదు అందించారు.

నిందితులను శిక్షించాలి

కళ్యాణదుర్గం రూరల్: రామగిరి మండలంలో దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలుకా అధ్యక్షుడు చెలిమప్ప డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు అధికమయ్యాయన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

ఆలయ భూములకు బహిరంగ వేలం



వజ్రకరూరులో ఆలయ భూములకు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

వజ్రకరూరు: స్థానిక శ్రీజనార్దన వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన భూములకు షీల్డ్‌టెండర్-కమ్- బహిరంగ వేలం శనివారం నిర్వహించారు. సర్వేనంబర్ 122-ఏలో మొత్తం 27.62 ఎకరాల భూమికి బహిరంగ వేలం నిర్వహించారు.బహిరంగ వేలంలో రూ.93 వేల ఆదాయం వచ్చినట్లు ఆలయ సూపరింటెండెంట్ వెంకటేష్ తెలిపారు. ఈఓ వాణి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుగుణమ్మ, దేవదాయశాఖ ఈఓ మల్లికార్జున, సహాయ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు వెంకటేశులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంజన్నకు అభిషేకం

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పురోహితులు స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, వెండి తమలపాకు అలంకరణ, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

- బక్రీద్ పండుగ సందేశాన్ని అందించిన ఖాజీలు, మత పెద్దలు
- రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఘనంగా బక్రీద్



కణేకల్లు రోడ్డులోని ఈద్గా మైదానంలో బక్రీద్ విశిష్టతను తెలియజేస్తున్న దృశ్యం



రాయదుర్గం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు



రాయదుర్గంలో సామూహిక ప్రార్థనలకు సిద్ధమైన ముస్లిలు



కణేకల్లులోని ఈద్గాలో ప్రత్యేక నమాజ్ చేస్తున్న ముస్లింలు

ఉరవకొండ: త్యాగానికి గొప్ప నిర్వచనంగా నిలిచే బక్రీద్ (ఈద్ ఉల్ అదా) వేడుకలు శనివారం ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటలకే ఉరవకొండ ఈద్గా మైదానం వద్దకు ముస్లింలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఖ్వాజీ యూనుస్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

కూడేరు: కూడేరు మండల వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొలుత కూడేరులో కలగళ్ల రోడ్డు వద్ద ఉన్న మసీదులో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ముతవల్లి బక్రీద్ పండుగ విశిష్టను వివరించారు.

వజ్రకరూరు: మండల వ్యాప్తంగా శనివారం బక్రీద్ వేడుకలు ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి, ఈద్గా మైదానానికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా ఈద్గాల వద్ద మత పెద్దలు సందేశం ఇచ్చారు. పట్టణంతో పాటు డి హీరేహాళ్, రాయదుర్గం, గుమ్మఘట్ట, కణే కల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.



ఉరవకొండలో బక్రీద్ సందేశాన్ని అందిస్తున్న ఖ్వాజీ యూనుస్

కణేకల్లు: త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను కణేకల్లులో శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూరానీ మసీద్ మౌలానా మక్సూద్ ఆలమ్ బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం 9గంటలకు సామూహిక నమాజ్, దువా జరిగింది. మాల్యం, 43ఉడేగోళం, బ్రహ్మసముద్రం, యర్రగుంట, పులచెర్లలో బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, నేత్రపల్లి, తాళ్లకెర, బీటీపీ, గోనబావి, గుమ్మఘట్ట, బేలోడు, గలగల, భూపసముద్రం తదితర గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగను ముస్లిలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

కుందుర్పి: మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అప్పిలేపల్లి, తెనగల్లు, జంబుగుంపల, కుందుర్పి, బెస్తరపల్లి, ఎనుములదొడ్డి తదితర గ్రామాల్లో ఉదయమే ఆయా గ్రామాలో ముస్లింలు ఈద్గాల వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అప్పిలేపల్లి సర్పంచ్ అతావుల్లా, ఎనుములదొడ్డి మాజీ ఉప సర్పంచ్ ఖాసీం తదితరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఈదుల్ అజ్ హా

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలో త్యాగానికి ప్రతీక ఈదుల్ అజ్ హా (బక్రీద్) పర్వదినాన్ని శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఖాజీ సాబ్‌లు, ఇమామ్‌లు ఈదుల్ అజ్‌హా కుద్బాను సజావుగా జరిపించారు. శనివారం ఉదయమే పట్టణంలోని బళ్లారి రోడ్డు ఈద్గా మైదానం, కణేకల్లు రోడ్డులోని ఈద్గా మైదానం, బీటీపీ రోడ్డు బైపాస్ వద్దనున్న ఈద్గా మైదానం, దర్గా మసీదుల్లో ఈదుల్ అజ్ హా ప్రత్యేక నమాజ్‌ను ఆచరించారు. బళ్లారి రోడ్డు ఈద్గా మైదానం, కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానాల్లో ప్రభుత్వ ఖాజీలు మహమ్మద్ సైపుల్లా, అతావుర్ రెహమాన్‌లు ఈదుల్ అజ్ హా నమాజ్ చేయించారు.

బొమ్మనహాళ్: మండలంలోని బొమ్మనహాళ్, గోవిందవాడ, ఉద్దేహాళ్, కల్‌హోళ, దర్గాహొన్నూరు, ఉంతకల్లు, శ్రీధరఘట్ట, గోనేహాళ్,నేమకల్లు తదితర గ్రామాల్లో ఈద్గా మైదానాల్లో ప్రార్థనలు చేశారు.



ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు



రాయదుర్గం బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లిలు



కూడేరులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిలు



బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిలు



వజ్రకరూరు ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కరీంసాబ్ మృతికి మాజీ ఎమ్మెల్యే విశ్వ సంతాపం



కరీంసాబ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న విడపనకల్లు వైఎస్సార్‌సీపీ నేతలు

ఉరవకొండ (విడపనకల్లు): విడపనకల్లు మండలంలోని వి.కొత్తకోటకు చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు ఖాదర్ తండ్రి కరీంసాబ్ (90) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి కరీంసాబ్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. విడపనకల్లు మండల వైఎస్సార్ సీపీ నాయకులు కరణం భీమిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కురుబ రమేష్, ఉపాధ్యక్షులు బోయ నాగేంద్ర, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, ఎంపీటీసీ తిమ్మరాజు, హనమంతు, వలి, అక్కిబాషా, రమేష్, హంపయ్య, జిలాన్, జంగం భీమేష్ తదితరులు కరీంసాబ్ మృతదేహం వద్ద నివాళులర్పించారు.

బసవేశ్వరుడి విగ్రహం ఊరేగింపు

ఉరవకొండ: విడపనకల్లు మండలం ఉండబండలో ఏర్పాటు చేసే బసవేశ్వరస్వామి నూతన విగ్రహాన్ని ఉరవకొండ గవిమఠం నుంచి పట్టణ వీధుల్లో శనివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఉదయం గవిమఠంలో చంద్రమౌళీశ్వరస్వామి, గవిసిద్ధేశ్వరుడికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి ఆధ్వర్యంలో బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ఉరవకొండ నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేక వాహనంలో బసవేశ్వరుడి విగ్రహన్ని ఉంచి పట్టణవీధుల్లో భారీ ఊరేగింపుగా ఉండబండకు తరలించారు. ఊరేగింపులో వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వీరశైవులు తరలివచ్చారు. ఆదివారం ఉండబండలో బసవేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



బసవేశ్వరుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న వీరశైవులు

పూర్వ విద్యార్థుల చేయూత

బొమ్మనహాళ్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడు బడిగే చిదానంద కుటుంబానికి బొమ్మనహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-21 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శనివారం ఆర్థికసాయం అందించారు. బడిగే చిదానంద అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మృతి చెందాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ. 72 వేలు బాధిత కుటుంబానికి అందించారు.



ఆర్థిక సాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఫీజుల దోపిడీని అరికట్టాలి

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజులు, పాఠ్య పుస్తకాల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ డిమాండ్ చేశారు. అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజులతో పేద, మధ్య తరగతి ప్రజల రక్తం పీలుస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నాయన్నారు. నారాయణ, ఏవీఆర్ విద్యా సంస్థలు అక్రమ అడ్మిషన్లు, ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు.

మేము సైతం...

- ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు
- నాలుగోరోజూ పెద్ద ఎత్తున స్పందన
- ప్రభుత్వాల మనసు మార్చాలని అల్లాను వేడుకున్న ముస్లింలు



మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో యాటకల్లు వద్ద సాగుతున్న ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర శని వారం నాల్గో రోజు బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి నుంచి శెట్టూరు మండలం యాటకల్లులోకి ప్రవేశించింది. అక్కడ నుంచి మంగంపల్లి, చిన్నంపల్లి, బచ్చేహళ్లి వరకు పాదయాత్ర సాగింది. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఘన స్వాగతం పలికారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఎంపీపీలు, శెట్టూరు మండలంలోని 16 గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, అనుబంధ సంఘాల నాయకులు పాదయాత్రకు మద్దతు పలికారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలు పాదయాత్రకు మద్దతు తెలిపి అల్లాను వేడుకున్నారు.

పాదయాత్రకు తోడుగా విశ్రాంత ఉద్యోగులు...

తలారి రంగయ్య ఆర్డీటీ కోసం చేస్తున్న పాదయాత్రకు అనంతపురం, తాడిపత్రి ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు మద్దతు తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగస్వామి, కేఎస్ఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శంకరయ్య, తాడిపత్రి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ జయప్రకాష్ రెడ్డితో పాటు తాడిపత్రి పార్టీ సీనియర్ నాయకులు కందిగోపుల మురళి, పలువురు సర్పంచులు మద్దతు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ రామ్మోహన్, మున్సిపల్ విభాగం కన్వీనర్ ఐ. సుధీర్, వివిధ మండలాల కన్వీనర్లు ఎంఎస్ రాయుడు, గొల్ల సూరి, జీహెచ్ రాయుడు, హనుమంతరాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటప్ప, ఎంపీపీలు సోమనాథ్‌రెడ్డి, అంజి, కమలా నాగరాజు, కంభం చంద్రశేఖర్ రెడ్డి, భీమేష్, అమరాపురం ఎంపీపీ ఈరన్న, సర్పంచులు ఈరన్న, విరుపాక్షి గౌడ్, ప్రకాష్, వెంకటేశులు, గొర్ల గంగాధర్, సత్యనారాయణరెడ్డి, విరుపాక్షి, నాగరాజు, పాలయ్య, ఎంపీటీసీలు ఐదుకల్లు ఎర్రిస్వామి, నరసింహులు, మల్లేశు, నగేష్, నాయకులు రామదాసు, ఈశ్వరప్ప, సత్తి, లక్ష్మణమూర్తి, సోమశేఖర్, ఈరన్న, పాండురంగ, రాజశేఖర్, అనంత రెడ్డి, శివ, వీరాంజనేయులు, చటాకుల రామాంజినేయులు, శ్యాంసుందర్ చౌదరి, బాబురావు, గౌరయ్య, టైలర్ వన్నూరుస్వామి, అయ్యగార్లపల్లి గంగాధర, లింగప్ప, నాగేంద్ర, సిద్ద లింగప్ప, గోపి, నాగేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రంలో ముగిసిన పాదయాత్ర

బ్రహ్మసముద్రం: పాదయాత్ర బొమ్మగానిపల్లి తండా, బొమ్మగానిపల్లి, రాయలదొడ్డి, కన్నేపల్లి, ముద్దలాపురం, పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి, సూగే పల్లి, కోనాపురం గ్రామాల్లో శనివారం విజయవంతంగా ముగిసింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర, వాణిజ్య విభాగం తాలూకా అధ్యక్షుడు పాతలింగప్ప, కోఆప్షన్ సభ్యుడు ఈశ్వర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ రాములు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ ఎంపీ తలారి రంగయ్య కాళ్లకు బొబ్బలు

కళ్యాణదుర్గం: మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. మూడో రోజు కొనసాగిన పాదయాత్ర.. ఏకంగా ఒకే రోజు సుమారు 21 కిలో మీటర్ల మేర నడిచారు. దీంతో మాజీ ఎంపీ తలారి రంగయ్య కాళ్లకు బొబ్బలు వచ్చాయి. డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య తలారి రంగయ్యకు చికిత్స అందించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేసే వరకూ తాను పాదయాత్ర చేసి తీరుతానని ఆయన స్పష్టం చేశారు.

నేతల సంఘీభావం

కణేకల్లు: తలారి రంగయ్య పాదయాత్రకు కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ నేతలు సంఘీభావం తెలిపారు. శెట్టూరు మండలం చెర్లోపల్లి, లక్ష్మంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు వేమన, హళ్లి నాగరాజు, జిల్లా పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి మారెంపల్లి మహేష్ తదితరులు శనివారం మద్దతు తెలిపారు.

గుమ్మఘట్ట నాయకులు మద్దతు..

గుమ్మఘట్ట: తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు మండల నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. శెట్టూరు మండలంలో చేస్తున్న పాదయాత్రలో మండల కన్వీనర్ గౌనిల శ్రీకాంతారెడ్డి, ఇతర నాయకులు కలిసి మద్దతు తెలిపారు.



మాజీ ఎంపీ తలారి రంగయ్యకు మద్దతుగా ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు



తలారి రంగయ్య పాదయాత్రకు మద్దతు తెలిపిన ముస్లింలు



పాదయాత్రలో పాల్గొన్న గుమ్మఘట్ట మండల వైఎస్సార్‌సీపీ నాయకులు